మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి: 01 సంచిక 160 | శనివారం 10-05-2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-







# శత్రు దాడులకు.. బదులిచ్చాం

- 50 డ్రోన్లను కూల్చేశామన్న ఆర్మీ చీఫ్
- త్రివిధ దళాధిపతులతో రాజ్నాథ్ భేటీ
- పాక్పై దాడి పరిస్థితులపై సమీక్ష
- బోర్డర్లో పాక్ పోస్టులను లేపేశాం
- స్పష్టం చేసిన త్రివిధ దళాధిపతులు


2 లో

# అవసరం అయితే బార్డర్‌కే వెళ్తా

## : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2 లో

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు పరిస్థితులు గంభీరంగా మారినప్పుడు, అవసరమైతే బార్డర్‌కు వెళ్లి స్వయంగా యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధమని ప్రకటించారు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో భారత సైన్యం చూపుతున్న ధైర్యసాహసాలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు.

# యుద్ధ వాతావరణంలో అందాల పోటీలు నిర్వహించడం తప్పుడు సంకేతం

## : ఎమ్మెల్సీ కవిత



2 లో

దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మిస్ వరల్డ్ పోటీలను వాయిదా వేయాలని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ, దేశం తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఇలాంటి గ్లామర్ ఈవెంట్ల నిర్వహణ సముచితం కాదని వ్యాఖ్యానించారు.


2 లో

# బోర్డర్‌లో పాక్ భీకర దాడులు..

## విదేశాంగ ప్రతినిధులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ

భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. శుక్రవారం రాత్రి పాక్ ఒక్కసారిగా పాక్ దాడులకు తెగబడటంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ ప్రతినిధులతో ప్రధాని మోడీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని మోడీ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. తాజాగా పాక్ చేస్తోన్న దాడులపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితులను ప్రధాని మోడీకి వివరించారు. సరిహద్దులో జరుగుతోన్న దాడుల గురించి మోడీ ఆరా తీశారు. మరోవైపు పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలతో సీఎంలతో ప్రధాని మోడీ ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# భవిష్యత్.. వ్యూహాలు

- అమిషాతో అజిత్ ధోవల్ మంతనాలు
- కేంద్ర హోంమంత్రి నివాసంలో హైలెవల్ భేటీ
- గుజరాత్ సీఎంకు ప్రధాని మోదీ ఫోన్
- భుజ్ లో క్షిపణి దాడులపై ఆరా
- ఆర్మీ చీఫ్ కు ప్రత్యేక అధికారాలిచ్చిన కేంద్రం
- టెరిటోరియల్ ఆర్మీని వినియోగించుకునే అవకాశం


2 లో

పాక్ తో ఉద్రిక్తతలు పెరిగిన వేళ, జాతీయ భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసంలో శుక్రవారం ఉదయం అత్యున్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు, హోంమంత్రిత్వశాఖ కార్యదర్శి హాజరయ్యారు.



2 లో

# కాంగ్రెస్ మాటలు విని ప్రజలు మోసపోయారు

- రేవంత్ దివాళా సీఎం – పథకాలన్నీ నిలిపేశారు
- కాంగ్రెస్ హామీలన్నీ అబద్ధాలే
- కాంగ్రెస్‌కు ప్రజల ఎదురు తిరుగుబాటు అవసరం
- స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం
- రైతుబంధు మొదటి పంటకే గతి లేదు
- ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది

– కేటీఆర్

**ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోయారని, ఇప్పుడు ఆ తప్పు తెలిసొస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు దీని ప్రభావం భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటి అమలులో విఫలమైందని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఆ హామీల అమలుకు నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.**

త్వరలోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.'పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు.

# డీలిమిటేషన్‌కు మేం వ్యతిరేకం కాదు: సీఎం రేవంత్

తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలు, పాలన విధానాలు దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై స్పందించారు. డీలిమిటేషన్‌పై మాట్లాడుతూ, "మేం వ్యతిరేకం కాదు. అయితే, కేంద్ర ప్రభుత్వం ముందుగా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి స్పష్టమైన ప్రాతిపదికను ఏర్పాటుచేయాలి. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలి. అభివృద్ధి చేస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదు. ఇది సామాజిక, రాజకీయ న్యాయానికి సంబంధించిన అంశం. చర్చ జరిగేలా చూడాలి" అని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో వినూత్న ప్రణాళికలతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. దేశంలో మొట్టమొదటిగా ఫ్యూచర్ సిటీ, నెట్ జీరో సిటీ ఏర్పాటుకు పునాది వేశామని చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నుల మాఫీ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, పారిశ్రామికీకరణకు మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను వివరిస్తూ 2 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని వెల్లడించారు.


జపాన్ పర్యటనలో తెలియచేసిన అంశాల ఆధారంగా, అక్కడి మానవ వనరుల అవసరాల కోసం తెలంగాణలో జపనీస్ భాషను నేర్పే కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.


2 లో

రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ సర్వే దేశానికి మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సర్వే బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ ప్రజలకూ ఉపయోగపడుతుందని వివరించారు.

## నేటి మాట

చివరి వరకు పోరాడగలిగే ధైర్యం ఉంటేనే ఎలాంటి పరిస్థితులు మధ్య అయిన విజయం సాధించవచ్చు



- చే గువేరా

# భారత్-పాకిస్తాన్ యుద్ధంలో తెలుగు జవాన్ వీరమరణం..


2 లో

- జమ్మూ కాశ్మీర్‌లో ప్రాణాలు విడిచిన ఏపీకి చెందిన మురళీ నాయక్..
- సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన జవాన్..


2 లో

# బలుచిస్తానీలకు స్వాతంత్ర్యం!

## రెండు ముక్కలైన పాకిస్థాన్ ?

- క్వెట్టాను స్వాధీనం చేసుకున్న బిఎల్ఏ
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్వాధీనం
- క్వెట్టాను వదిలి పరారైన పాకిస్థాన్ సైన్యం
- బలూచిస్థాన్‌లో స్థానికుల సంబరాలు


2 లో

# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు.. సైబర్ నేరగాళ్ల కొత్త దందా: వీసీ సజ్జనార్

భారత్, పాకిస్తాన్‌ల మధ్య తాజాగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇదే అదునుగా భావించిన సైబర్ నేరగాళ్లు ప్రజలను మాయ చేసి డబ్బులు దోచేందుకు రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఎక్స్ వేదికగా శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ పోస్ట్ చేశారు.



సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ఆర్మీ అధికారులమంటూ సందేశాలు పంపుతూ.. అందిన కాడికి దండుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, డొనేషన్ సందేశాలను నమ్మి డబ్బు చెల్లిచకండని సూచించారు.

## బోర్డర్‌లో పాక్ భీకర దాడులు.. విదేశాంగ ప్రతినిధులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ

భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. శుక్రవారం రాత్రి పాక్ ఒక్కసారిగా పాక్ దాడులకు తెగబడటంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ ప్రతినిధులతో ప్రధాని మోడీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని మోడీ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. తాజాగా పాక్ చేస్తోన్న దాడులపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితులను ప్రధాని మోడీకి వివరించారు. సరిహద్దులో జరుగుతోన్న దాడుల గురించి మోడీ ఆరా తీశారు. మరోవైపు పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలతో సీఎంలతో ప్రధాని మోడీ ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

కాగా, భారత్ చేతిలో చావు దెబ్బ తిన్న పాక్ మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ యూరీ, కుప్వారా, పూంఛ్, నౌగామ్, సాంబా, తంగదార్, సెక్టర్లలోని భారత సైనిక స్థావరాలపై శుక్రవారం మళ్లీ కాల్పులకు తెగబడింది. ఓ వైపు కాల్పులు చేస్తూ.. మరోవైపు సరిహద్దులోని పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులకు ప్రయత్నించింది. సాంబా సెక్టర్, పోఖ్రాన్, ఫిరోజ్ పూర్, పంజాబ్‌లోని పఠాన్ కోట్‌లో పాక్ డ్రోన్ దాడులకు పాల్పడగా.. వెంటనే అప్రమత్తమైన భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వాటిని గాల్లోని ధ్వంసం చేసింది.

పాక్ దాడుల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా జమ్మూతో పాటు పలు ప్రాంతాల్లో మళ్లీ వార్ సైరన్లు మోగాయి. పాక్ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు బ్లాక్ అవుట్ ప్రకటించారు. పాక్ దాడులకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. ఓ వైపు పాక్ ఆర్మీ కాల్పులు తిప్పికొడుతూ.. మరోవైపు గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ డ్రోన్లను తునాతునకలు చేస్తోంది. దీంతో మరోసారి ఇరు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది.

## భారత్-పాకిస్తాన్ యుద్ధంలో తెలుగు జవాన్ వీరమరణం..

భారత్–పాకిస్తాన్ యుద్ధంలో తెలుగు జవాన్ వీరమరణం పొందాడు.. జమ్మూ కాశ్మీర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీ నాయక్ ప్రాణాలు విడిచారు.. పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో మృతి చెందాడు జవాన్ మురళీ నాయక్.. ఆయన స్వస్థలం ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండా.. రేపు కళ్లి తండాకు మురళీ నాయక్ పార్థివదేహాన్ని తరలించేందుకు భారత ఆర్మీ ఏర్పాట్లు చేసింది.. గోరంట్ల మండలం కళ్లితాండ గ్రామానికి చెందిన జ్యోతిబాయి, శ్రీరాముల నాయక్‌కు ఏకైక సంతానం మురళీ నాయక్.. సోమందేపల్లిలోని విజ్ఞాన్ స్కూల్ విద్యా వ్యాసం చేసిన ఆయన.. 2022లో ఇండియన్ ఆర్మీలో చేరాడు.. నాసిక్‌లో ట్రైనింగ్ పొంది, జమ్మూ కాశ్మీర్‌లో విధులు నిర్వహించి తిరిగి పంజాబ్ కు ట్రాన్ఫర్ అయ్యాడు.. పంజాబ్‌లో పనిచేస్తుండగా.. భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. రెండు రోజుల క్రితం పంజాబ్ నుండి జమ్మూకు విధుల నిమిత్తం వెళ్లాడు.. కానీ, పాక్ కాల్పుల్లో వీరమరణం పొందాడు.. ఇక, వీర జవాన్ మురళీ నాయక్ మరణవార్త విని గుండెలవిసేలా రోదిస్తున్నారు ఆయన కుటుంబ సభ్యులు.. వీరజవాన్ మురళీ నాయక్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

మురళీ నాయక్ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. అంటూ ట్వీట్ చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. మరోవైపు, ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు మంత్రి నారా లోకేష్.. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కళ్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం.. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని ప్రకటించారు నారా లోకేష్..

ఇక, జమ్ముకశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణంపై మాజీ సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మురళీనాయక్ స్వస్థలం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కళ్లి తండా.. దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని మరువలేమన్న జగన్.. మురళీనాయక్ కుటంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.. పలువురు మంత్రులు, రాజకీయ ప్రముఖులు మురళీనాయక్ మృతికి సంతాపం ప్రకటించారు..

## త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

భారత్ –పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో ఏర్పాటు చేసిన కీలక సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనిల్ చౌహాన్ సహా తివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. భారత సరిహద్దుల్లో పాకిస్థాన్ డ్రోన్ దాడులు చేయడం, భారత భద్రతా దళాలు వాటిని ధీటుగా ఎదుర్కోవడం సహా తాజా పరిణామాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. అలాగే పాక్ కవ్వింపు చర్యలకు భారత్ తీసుకోవాల్సిన చర్యలతో పాటు పాక్ ఎదురుదాడులను తిప్పికొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చ జరిగిందని తెలుస్తోంది.

## డీలిమిటేషన్‌కు మేం వ్యతిరేకం కాదు: సీఎం రేవంత్

తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలు, పాలన విధానాలు దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై స్పందించారు. డీలిమిటేషన్‌పై మాట్లాడుతూ, "మేం వ్యతిరేకం కాదు. అయితే, కేంద్ర ప్రభుత్వం ముందుగా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి స్పష్టమైన ప్రాతిపదికను ఏర్పాటుచేయాలి. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలి. అభివృద్ధి చేస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదు. ఇది సామాజిక, రాజకీయ న్యాయానికి సంబంధించిన అంశం. చర్చ జరిగేలా చూడాలి" అని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో వినూత్న ప్రణాళికలతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. దేశంలో మొట్టమొదటిగా ఫ్యూచర్ సిటీ, నెట్ జీరో సిటీ ఏర్పాటుకు పునాది వేశామని చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నుల మాఫీ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, పారిశ్రామికీకరణకు మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను వివరిస్తూ 2 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని వెల్లడించారు.

జపాన్ పర్యటనలో తెలియచేసిన అంశాల ఆధారంగా, అక్కడి మానవ వనరుల అవసరాల కోసం తెలంగాణలో జపనీస్ భాషను నేర్పే కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ సర్వే దేశానికి మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సర్వే బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ ప్రజలకూ ఉపయోగపడుతుందని వివరించారు.

రైతులకు మద్దతుగా ఏడాదిలోనే 25 లక్షల మందికి రూ.21,617 కోట్ల రుణమాఫీ చేసినట్టు తెలిపారు. వరిబిత్తనానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పలు బాధ్యతలు అప్పగిస్తూ, వారి ఆర్థిక స్థిరత్వానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలల నిర్వహణ బాధ్యతలు వారికే అప్పగించడం వంటి చర్యలతో మహిళా శక్తికి మద్దతు తెలియజేసినట్టు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల నియామకంపై మాట్లాడుతూ, తొలినెలలోనే 59,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. నిరుద్యోగ యువత కోసం స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, టాటా టెక్నాలజీస్ సహకారంతో 105 ఐటీఐలను ఆధునీకరించామని చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు చేపట్టినవేనన్నారు.

సైనికుల సేవలను ప్రశంసిస్తూ, "భారతీయ సైన్యానికి సెల్యూట్. దేశ రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న సైనికులకు మద్దతు తెలపాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు.

## యుద్ధ వాతావరణంలో అందాల పోటీలు నిర్వహించడం తప్పుడు సంకేతం : ఎమ్మెల్సీ కవిత

దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మిస్ వరల్డ్ పోటీలను వాయిదా వేయాలని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ, దేశం తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఇలాంటి గ్లామర్ ఈవెంట్ల నిర్వహణ సముచితం కాదని వ్యాఖ్యానించారు. ఐపీఎల్ టోర్నమెంట్ వాయిదా వేసినట్టే, మిస్ వరల్డ్ పోటీలను కూడా వాయిదా వేయడం అవసరమని సూచించారు.

దేశంలో యుద్ధ వాతావరణం నెలకొన్న సందర్భంలో అందాల పోటీలు నిర్వహిస్తే, అది తెలంగాణపై తప్పు అభిప్రాయాలు కలిగించొచ్చని కవిత హెచ్చరించారు. "ఇది బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన సమయం. దేశానికి తప్పుడు సంకేతాలు వెళ్ళకూడదు," అని ఆమె అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీకి కవిత నాయకత్వం వహించారు. పాకిస్తాన్ దాడుల్లో వీరమరణం పొందిన సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలను సమర్థవంతంగా ధ్వంసం చేసిందని తెలిపారు. "మన సైన్యం భద్రత కలిగించే పటిష్ట శక్తిగా నిలిచింది. ఈ విజయం వారికి ధైర్యం, ప్రోత్సాహం కలిగించాల్సిన సందర్భం," అని కవిత అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘీభావ ర్యాలీలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. "ఇంకొన్ని నెలలుగా రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితి నెలకొన్నది. అలాంటి పరిస్థితిలో పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం ఉంది" అని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకే కాదు, ప్రజలకు కూడా ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నదని ఆమె ఆరోపించారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యల వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోందని, ప్రజలు సీఎం మాట్లాడే తీరు చూసి నవ్వుకుంటున్నారని కవిత ఎద్దేవా చేశారు.

## చావు దెబ్బ రుచి చూపించాం.. ఖబడ్దార్ పాకిస్థాన్..! కిషన్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ –పాక్ మధ్య యుద్ద మేఘాలు కమ్ముకున్నాయి. భారత సరిహద్దు వెంబడి పాక్ చేస్తున్న కవ్వింపు చర్యలకు ఇండియన్ ఆర్మీ ధీటుగా సమాధానం ఇస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య జరుగుతున్న దాడులపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంచలన ట్వీట్ చేశారు. చావు దెబ్బ రుచి చూపించాం.. ఖబడ్దార్ పాకిస్థాన్! అంటూ హెచ్చరించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి.. మోడీకే చెప్పాం.. అవును మోడీకే చెప్పాం..!, పహల్గామ్ లో మీరు చేసిన నెత్తుటి వికృతక్రీడ గురించి మోడీకే చెప్పాం.. అని రాసుకొచ్చారు. అలాగే అతివల నుదుట సింధూరాన్ని చెరిపి మీరు పొందిన ఉన్మాదానందాన్ని మోడీ కే చెప్పాం.. మతం అడిగి మీరు సృష్టించిన నెత్తుటి కలిని మా మోడీకే చెప్పాం.. అని వ్యాఖ్యానించారు. అంతేగాక భారత మహిళా శక్తిని ఎగతాళి చేసిన మీ పాలిట రక్త సింధూరం లిఖిస్తున్నాం.. నింగి, నేల, నీరు ఏ ప్రదేశంలోనైనా మీకు చావు దెబ్బ రుచి చూపించాం అని హాట్ కామెంట్స్ చేశారు. ఇక పహల్గామ్‌లో మీరు చేసిన గాయం ఇప్పుడు గర్జనగా మారింది అంటూ.. ఖబడ్దార్ పాకిస్తాన్! అని కేంద్రమంత్రి వార్నింగ్ ఇచ్చారు.

## బలుచిస్తానీలకు స్వాతంత్ర్యం! రెండు ముక్కలైన పాకిస్థాన్

పాకిస్థాన్ మళ్లీ విభజన దిశగా సాగుతోందా 1971లో తూర్పు పాకిస్థాన్ విభజన తర్వాత దేశం మరోసారి రెండు ముక్కలు కాబోతున్నదా అనే అనుమానాలు ఇప్పుడిప్పుడే బలపడుతున్నాయి. తాజాగా బలూచిస్తాన్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ అనుమానాలకు బలం చేకూర్చుతున్నాయి. అక్కడి ప్రధాన నగరం క్వెట్టాను బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

పాక్ సైన్యాన్ని తరిమిన బలూచీలు

బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పోరాటం ముమ్మరమైంది. క్వెట్టాలోని కీలక ప్రభుత్వ భవనాలు, ఆర్మీ కేంద్రాలు ఈ సాయుధ సంస్థ చేతిలోకి వెళ్లిపోయాయని సమాచారం. పాకిస్థాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లిపోయిందని, ప్రజలు తిరుగుబాటుదారులకు మద్దతు తెలుపుతూ సంబరాలు జరుపుకుంటున్నారని అక్కడి స్థానిక నివేదికలు పేర్కొంటున్నాయి.

చరిత్రలోకి ఒక చూపు

1947లో భారత్–పాకిస్థాన్ విడిపోయిన తర్వాత కూడా బలూచిస్తాన్ ప్రాంతం 'ఖాన్ ఆఫ్ కలాత్' అనే స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. కానీ 1948లో పాకిస్థాన్ సైనిక దాడి చేసి బలూచిస్తాన్‌ను బలవంతంగా విలీనం చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాంత ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారు. పాక్‌లో ఉన్న మొత్తం భూభాగంలో 44 శాతం భాగం బలూచిస్తాన్‌దే అయినప్పటికీ, జనాభాలో మాత్రం వారు కేవలం 7–8 శాతమే.

2000లో ప్రారంభమైన బీఎల్‌ఏ పోరాటం

బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ 2000లో ఏర్పడింది. అప్పటి నుంచి ఈ గ్రూప్ పాక్ సైన్యం, ప్రభుత్వ సదుపాయాలపై వరుస దాడులు చేస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థను బషీర్ జైబ్ నేతృత్వం వహిస్తున్నాడు. ఆయన నేతృత్వంలో BLA మరింత శక్తివంతంగా మారింది. ఇటీవల గ్వాదర్ పోర్టు వద్ద చైనా ఇంజనీర్లపై దాడులు, ఐఈడీ పేలుళ్లు, జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం వంటి ఘటనలు చర్చనీయాంశంగా మారాయి.

క్వెట్టా మీద పూర్తిగా ఆధిపత్యం

సమీప కాలంలో క్వెట్టాలో బీఎల్‌ఏ దాడులు ఉద్ధృతంగా జరిగాయి. పాకిస్తాన్ ఫ్రాంటియర్ కార్ప్స్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో పాక్ సైన్యం వెనక్కి తగ్గినట్లు సమాచారం. బలూచిలు నగరాన్ని పూర్తిగా నియంత్రణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

భారత్ పాత్ర

ఇటీవల భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ బలూచిస్తాన్ లో తిరుగుబాటుదారుల ఉత్సాహం మరింత పెరిగింది. ఈ సాయంతో బలూచిలు తమ "స్వతంత్ర దేశం" కలను నిజం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

## అవసరం అయితే బార్డర్‌కే వెళ్తా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల అమానవీయ చర్యగా పేర్కొన్నారు. నిరాయుధులపై జరిపిన దాడి హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసిన కుట్రేనని అభిప్రాయపడ్డారు.

ఉత్తమ్ మాట్లాడుతూ, "నేను స్వయంగా మిలటరీ సేవలలో పని చేశాను. యుద్ధ పరిజ్ఞానం ఉంది. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం రఫెల్ యుద్ధ విమానాలు, కామికజే డ్రోన్లు, హ్యామర్ బాంబుల వంటి ఆధునిక ఆయుధాలను సమర్థంగా వినియోగించింది. ఇవి సరిహద్దును దాటి కాకుండానే లక్ష్యాలను ఛేదించాయి," అని వివరించారు.

పాక్ రఫెల్ కూల్చేశామన్న ప్రచారం నిరాధారమని ఖండించారు. "భారత ఆర్మీ శక్తిని ఇప్పుడు అంతర్జాతీయంగా గుర్తిస్తున్నారు. ఇలాంటి సమయంలో అందరూ దేశానికి, సైన్యానికి సంఘీభావంగా ఉండాలి. ఫేక్ వార్తలను నమ్మకండి. రాజకీయాలను పక్కనపెట్టి దేశ రక్షణకు మద్దతుగా నిలవాలి," అని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదాస్పద కాలంలో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్టు ఉత్తమ్ స్పష్టం చేశారు.

## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు.. సైబర్ నేరగాళ్ల కొత్త దందా: వీసీ సజ్జనార్

భారత్, పాకిస్తాన్‌ల మధ్య తాజాగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇదే అదునుగా భావించిన సైబర్ నేరగాళ్లు ప్రజలను మాయ చేసి డబ్బులు దోచేందుకు రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఎక్స్ వేదికగా శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ పోస్ట్ చేశారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ఆర్మీ అధికారులమంటూ సందేశాలు పంపుతూ.. అందిన కాడికి దండుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, డొనేషన్ సందేశాలను నమ్మి డబ్బు చెల్లించకండని సూచించారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ దోస్త్ ఫోటోను సజ్జనార్ షేర్ చేశారు. అందులో కేంద్ర బలగాల పేరుతో ఫేక్ డొనేషన్స్ సేకరిస్తారు.. డొనేషన్ రిక్వెస్ట్ వస్తే.. చేసే ముందు వెరిఫై చేసుకోవాలని సూచించారు. ఫేక్ డొనేషన్ రిక్వెస్ట్ అనిపిస్తే.. దాన్ని రిపోర్ట్ కొట్టాలని, cybercrime.gov.inకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## శత్రు దాడులకు.. బదులిచ్చాం

రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ శుక్రవారం ఉదయం త్రివిధ దళాధిపతులు, సీడీఎస్తో సమావేశమయ్యారు. గురువారం రాత్రి సరిహద్దు రాష్ట్రాల్లో పాక్ దాడులను భారత బలగాలు తిప్పికొట్టిన నేపథ్యంలో న్యూఢిల్లీలో కీల క భేటీ జరిగింది. రాజస్థాన్, గుజరాత్లో పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ దాడులను భారత సైన్యం తిప్పికొట్టిన కొన్ని గంటల్లోనే ఈ స మావేశం జరగడం గమనార్హం. ఈ భేటీలో పాక్ చేసిన దాడి వివరాలతో పాటు తాము చేసిన ఎదురు దాడి వివరాలను రక్షణ మంత్రికి దళాధిప తులు వివరించారు. పాక్ దాడుల్లో ఎటువంటి న ష్టం వాటిల్ల లేదని వెల్లడించారు...

50 డ్రోన్లు కూల్చేశాం..

దాడి వివరాలు వెల్లడించిన ఆర్మీ ఆపరేషన్ సిందూర్ భారత్ పాక్ మధ్య పూర్తి స్థాయి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. భారత ఆర్మీ దాడితో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్తాన్.. ప్రతీకారం తీర్చుకోవాలనే దురుద్దేశంతో సరిహద్దు వెంబడి కాల్పులకు తెగబడు తోంది. అయితే ఎప్పటికప్పుడు పాక్కు భారత్ గట్టిగా బుద్ది చెబుతోంది. ఈ క్రమంలో పాకిస్తాన్ సైనిక పోస్టును ధ్వంసం చేస్తున్న మొట్టమొదటి అధికారిక వీడియోను భారత ఆర్మీ.. తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది.

పాక్ సైనిక పోస్టులను లేపేశాం.. ఆపరేషన్ సిందూర్లో పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ విరుచుపడుతోంది. దీంతో పాకిస్తాన్ కూడా భారత సరిహద్దులోని ప్రాంతాల్లో కాల్పులకు తెగపడుతోంది. జమ్మూలోని పలు ప్రాంతాల్లో పాకిస్తాన్ భూభాగంపై నుంచి పదుల సంఖ్యలో డ్రోన్లు జమ్మూ వైపు దూసుకువస్తున్నాయి. ఆ డ్రోన్లు ఉధంపూర్, జమ్మూ, అఖ్నూర్, పఠాన్కోట్ వైపు దూసుకొచ్చాయి. అయితే.. డ్రోన్ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది. సుమారు 50 పాకిస్తాన్ డ్రోన్లను కూల్చేసింది. అలాగే.. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులను ధ్వంసం చేసింది. ఇందుకు సంబంధిం చిన మొట్టమొదటి అధికారిక వీడియోను భారత ఆర్మీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. సైనిక పోస్టులను కూల్చేందుకు యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులను ఉపయోగించినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.

## భవిష్యత్.. వ్యూహాలు

పాక్ తో ఉద్రిక్తతలు పెరిగిన వేళ, జాతీయ భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసంలో శుక్రవారం ఉదయం అత్యున్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు, హోంమంత్రిత్వశాఖ కార్యదర్శి హాజరయ్యారు.

సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడంతో పాటు, గత రాత్రి జరిగిన సైనిక ప్రతిదాడుల్లో భారత వైపు నష్టం జరగకపోవడాన్ని హోంమంత్రి అమిత్ షా మెచ్చుకున్నారు. త్రివిధ దళాల దృఢత్వాన్ని ప్రశంసించారు.

భుజ్ దాడిపై ప్రధాని మోదీ ఆరా

గుజరాత్ రాష్ట్రంలోని భుజ్ ప్రాంతంపై పాక్ జరిపిన క్షిపణి దాడి నేపథ్యంలో, ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా చర్యలు, ప్రజల రక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై సమాచారం పొందారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉంటుందని సూచించారు.

ఆర్మీ చీఫ్‌కు విస్తృత అధికారాలు

వస్తున్న రోజుల్లో అత్యవసర చర్యలు తీసుకునే అవసరం ఉందన్న దృష్టితో, భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం ప్రత్యేక అధికారాలు కల్పించింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రెగ్యులర్ ఆర్మీకి తోడ్పడేలా వినియోగించుకునే అధికారాన్ని అందించింది. టెరిటోరియల్ ఆర్మీలో పనిచేస్తున్న ఏ అధికారిని లేదా సిబ్బందిని అవసరానుసారం ఉపయోగించేందుకు ఆర్మీ చీఫ్‌కు ఈ అధికారాలు ఇచ్చినట్టు రక్షణ వర్గాలు తెలిపాయి.

## కాంగ్రెస్ మాటలు విని ప్రజలు మోసపోయారు : కేటీఆర్

ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోయారని, ఇప్పుడు ఆ తప్పు తెలిసొస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు దీని ప్రభావం భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటి అమలులో విఫలమైందని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున ఆ హామీల అమలుకు నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

త్వరలోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబందు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబందు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీఆర్ ప్రశ్నించారు.

'అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటున్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటుకి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# ధాన్యం కొనుగోలు చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎర్రబెల్లి



హసన్‌పర్తి , 09 మే (క్రాంతి న్యూస్ ):ధాన్యం కొనుగోలు సెంటర్‌లో ధాన్యాన్నీ కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దుయ్యబట్టారు. రెండో డివిజన్ వంగపహాడ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో కనీసం గన్నీ సంచులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.

కాగా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించేందుకు లారీలు లేక నానాయాతన పడుతున్నారని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మిస్ వరల్డ్ -2025 పోటీలను రద్దు చేయాలి : విశ్వహిందూ పరిషత్




హైదరాబాద్ , 09 మే (క్రాంతి న్యూస్ ): మిస్ వరల్డ్ పిస్కోవాతో సహా 111 దేశాల నుంచి సుందరీమణులంతా హైదరాబాద్ కు చేరుకున్నారు. రేపటి నుంచి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే భామలు, న్యాయ నిర్ణేతలు, అతిథులు అంతా ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. భారత్ - పాక్ ల మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ లో అందాలపోటీల్లో ఎలాంటి తప్పిదం జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో నగరంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. శత్రుదేశాల ప్రతినిధులతో పోటీలు ఎలా జరుపుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చొరబాటుదారులను వెంటనే హైదరాబాద్ నుంచి వెనక్కి పంపించాలని విశ్వహిందూ పరిషత్ కోరింది.

# రూ.10లక్షల విలువైన గంజాయి పట్టివేత



సంగారెడ్డి , 09 మే (క్రాంతి న్యూస్ ): మహారాష్ట్ర ఔరంగబాద్‌లోని ఒక కంపెనీలో అపరేటర్‌గా పని చేస్తున్న వ్యక్తి వస్తున్న జీతం సరిపోవడం లేదని గంజాయి వ్యాపారంలోకి దిగాడు. రెండేళ్లుగా ఉద్యోగంతో పాటు గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. 2023లో ఒకమారు గంజాయి రవాణా చేస్తూ అబుల్లాపూర్ మెట్‌లో ఒకసారి పట్టుబడ్డాయి. ఈ కేసులో జైలుకు కూడా వెళ్లివచ్చాడు. ఐనా గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సెన్ మరోమారు గంజాయిని తరలిస్తూ ఎస్టిఎఫ్ ఏ టీమ్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన ఘటన వెలుగులోకి వచ్చింది.

జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సెన్ అనే వ్యక్తి సీలేరు నుంచి గంజాయిని తీసుకొని మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో అమ్మకాలు సాగిస్తూ ఉంటాడు. లక్ష్మీబాయి అనే మహిళ వద్ద 20.6 కేజీల గంజాయిని తీసుకొని జాతీయ రహదారి 65లో సంగారెడ్డి పోతురెడ్డిపల్లిలోని పల్లవి అపార్ట్‌మెంట్ ప్రాంతంలో కారులో వెళ్తుండగా గంజాయిని ఎస్టి ఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి టీమ్, సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసుల్లో గంజాయిని కొనుగోలు చేసి అమ్మకాల కోసం తీసుకెళ్తున్న జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సెన్, గంజాయి అమ్మకాలు జరిపిన లక్ష్మీబాయి, కృష్ణ కొన అనే వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కారు, గంజాయిలను స్వాధీనం చేసుకొని, నిందితుడు జలీలోద్దీన్ సిద్దిఖి అహ్మమద్ హుస్సెన్ అరెస్టు చేసి సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్టి ఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.10 లక్షలు ఉంటుందని తెలిపారు.

# హైదరాబాద్ బిహెచ్ఈఎల్ గేట్లు మూసివేత : కొత్త టైమింగ్స్ పెట్టిన అధికారులు

హైదరాబాద్, 09 మే (క్రాంతి న్యూస్): ఇండియా, పాకిస్తాన్ హై టెన్షన్ క్రమంలో దేశ వ్యాప్తంగా అప్రమత్తమైంది ప్రభుత్వం. దేశవ్యాప్తంగా ఉన్న భద్రతా మరియు ఇతర కీలక సంస్థల విషయంలో కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది కేంద్రం. ఈ క్రమంలోనే హైదరాబాద్ లింగంపల్లిలో ఉన్న బీహెచ్ఈఎల్ కంపెనీకి కొత్త టైమింగ్స్ విధించింది. ఇప్పటి వరకు నిరంతరం తెరిచే మెయిన్ గేట్లను ఇకపై మూసివేస్తున్నారు. బీహెచ్ఈఎల్ కంపెనీ చుట్టూ ఆరు గేట్లు ఉన్నాయి. ఈ గేట్ల నుంచి కంపెనీ ఉద్యోగులే కాకుండా స్థానిక ప్రజలు, ఇతరులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇకపై అలాంటి రాకపోకలపై ఆంక్షలు విధించింది బీహెచ్ఈఎల్.

హైదరాబాద్ లింగంపల్లిలోని బీహెచ్ఈఎల్ గేట్ల మూసివేత శుక్రవారం నుంచి అమలులోకి వస్తుంది. భద్రతా కారణాల రీత్యా గేట్లు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గేట్ల మూసివేత టైమింగ్స్ ఇలా ఉన్నాయి:

మెయిన్ చెక్ పోస్ట్: రాత్రి 11:30 నుంచి ఉదయం 5:00 వరకు మూసివేస్తారు.

శ్రీనివాస్ థియేటర్ గేట్: భద్రతా కారణాలతో పూర్తిగా మూసివేశారు.

హెచ్ఐజి (జెడ్పీహెచ్ఎస్) గేట్: ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు, సాయంత్రం 5:30 నుంచి ఉదయం 5:30 వరకు మూసి ఉంటుంది.

హెచ్ఐజి (సుందరవనం పార్కు) గేట్: ఓపెన్ ఉంటుంది.

ఎల్ఐజి గేట్: ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు, సాయంత్రం 5:30 నుంచి ఉదయం 5:30 వరకు మూసి ఉంటుంది.




ఎమ్ఏసి సొసైటీ రోడ్ గేట్: పూర్తిగా మూసివేశారు.

సిఐఎస్ఎఫ్ బరాక్ రోడ్ గేట్: పూర్తిగా మూసివేశారు.


ఎమ్ఐజి (నెహ్రూ పార్క్ రోడ్) గేట్: ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు, సాయంత్రం 5:30 నుంచి ఉదయం 5:30 వరకు మూసి ఉంటుంది.

ఎమ్ఐజి (బుధవారం మార్కెట్ రోడ్) గేట్: పూర్తిగా మూసివేశారు.

భారత%-%పాకిస్తాన్ మధ్య తీవ్రతరం అవుతున్న యుద్ధ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని గేట్లను మూసివేస్తున్నట్లు బీహెచ్ఈఎల్ ప్రకటించింది. అయితే అంబులెన్స్, ఫైర్ సర్వీస్ వంటి అత్యవసర సేవలకు అనుమతి ఉంటుంది. లింగంపల్లి బీహెచ్ఈఎల్ ఉద్యోగులు, నివాసితులు ఈ షెడ్యూల్‌ను గుర్తుంచుకోవాల్సిందిగా బీహెచ్ఈఎల్ విజ్ఞప్తి చేసింది.

# తొమ్మిది నెలల క్రితమే వివాహం.. విషాదంలో శ్రీధర్ కుటుంబం

కామారెడ్డి , 09 మే (క్రాంతి న్యూస్ ):కర్రెగుట్ట తండాలో జరిగి ల్యాండ్ మైన్ పేలుడులో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ (26) మృతి చెందాడు. శ్రీధర్ మరణవార్త తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీధర్ మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలముకున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితమే శ్రీధర్ ఉద్యోగంలో చేరాడు. శ్రీధర్‌కు తొమ్మిది నెలల క్రితమే శ్రీవాణితో వివాహం జరిగింది. ఇంతలోనే ఈ ఘటన జరగడంతో



గ్రామంలో ప్రతీఒక్కరు కంటతడి పెడుతున్న పరిస్థితి. కాగా.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. ఈ పేలుడులో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఈనెల 7న కూంబింగ్ కోసం పోలీసులు వెళ్లగా గురువారం తెల్లవారుజామున ఈ పేలుడు సంభవించింది. తెలంగాణకు చెందిన ముగ్గురు గ్రౌహౌండ్స్ పోలీసులు అక్కడికిక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ ఐఈడీ పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. వెంటనే మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు తరలించి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అంతేకాకుండా ఈ పేలుడు అనంతరం భద్రతా దళాలకు మావోయిస్టులకు మధ్యం కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్ గాయపడగా.. ఆయనను కూడా వెంటనే హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. మరణించిన కానిస్టేబుళ్ల మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం హనుమకొండ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారు. మరోవైపు ఈ పేలుడు అనంతరం కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలను మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించగా.. వారిలో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, ఎస్.జెడ్.సీ.మెంబర్ బండి ప్రకాశ్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని ఇంకా పోలీసులు ధృవీకరించలేదు.

## విజయవాడ రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు



విజయవాడ , 09 మే (క్రాంతి న్యూస్ ): భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం రాత్రి విజయవాడ రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ జేవీ రమణ, ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ కోట జోజి ఆధ్వర్యంలో సిబ్బంది, డాగ్ స్క్వాడ్‌లతో 5 బృందాలుగా ఏర్పడి స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాంలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, వెయింటింగ్ హాల్స్, టికెట్ కౌంటర్లు, బుకింగ్ ఆఫీసులు, పార్శిల్ ప్రాంతంతో పాటుగా ఔటర్‌లోని పూల మార్కెట్, డీజిల్ లోకో షెడ్ ప్రాంతాల్లో బ్యాగులు సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు. అన్ని సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు.

## భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు



రెజిమెంటల్ బజార్ , 09 మే (క్రాంతి న్యూస్ ):ఆపరేషన్ సిందూర్‌లో పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్‌లోని శ్రీ వీర హనుమాన్ దేవాలయంలో ఈ ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టినట్లు ఆలయ కార్య నిర్వాహక అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఢిల్లీ , 09 మే (క్రాంతి న్యూస్ ): భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతల వాతావరణం పెరుగుతోంది. దీంతో సరిహద్దు రాష్ట్రాల్లో కేంద్రం హై అలర్ట్ ప్రకటించింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. సరిహద్దు రాష్ట్రాలలోని తెలంగాణ నివాసితుల కోసం తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ సరిహద్దులో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు రాష్ట్రాల్లో ప్రస్తుతం నివసిస్తున్న తెలంగాణ నివాసితులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలను అందించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా సేవలను నిర్ధారించడానికి కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని అధికారులు తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు.




ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ నంబర్లు ల్యాండ్‌లైన్: 011-23380556, వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ , లైజన్ హెడ్ - మొబైల్: 9871999044 , హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు - మొబైల్: 9971387500, జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - మొబైల్: 9643723157, సీహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మొబైల్: 9949351270 నెంబర్లలో సంప్రదించవచ్చని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కమిషనర్ తెలిపారు.

ఏపీ భవన్‌లో కూడా..

అలాగే భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా తాజాగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ నంబర్లు 011-23387089, 98719 99430, 98719 99053ను ప్రకటించారు. అదనపు సమాచారం, సహాయం కోసం డిప్యూటీ కమిషనర్ నంబర్ 98719 90081, లైజన్ ఆఫీసర్ నంబర్ 9818395787ను అందుబాటులోకి తెచ్చారు.

## మీ ఆవేదన తీర్చలేనిది.. మురళీనాయక్ ఫ్యామిలీకి సీఎం పరామర్శ..



భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.

## మురళి త్యాగాన్ని జాతి మరువదు: పవన్



ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## డిప్యూటీ కలెక్టర్‌కు డిమోషన్.. సుప్రీం సంచలన తీర్పు

న్యూఢిల్లీ , 09 మే (క్రాంతి న్యూస్ ):ఏపీ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన డిప్యూటీ కలెక్టర్ విషయంలో సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.



డిప్యూటీ కలెక్టర్‌ను ఎమ్మార్వోగా డిమోషన్ చేస్తూ సుప్రీం తీర్పునిచ్చింది. డిప్యూటీ కలెక్టర్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తాము చట్టానికి అతీతులమన్న భావనను ప్రభుత్వ అధికారులు తగ్గించుకోవాలని వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు అమరావతి, విజయవాడ , తీహార్.. ఏ జైలుకు వెళ్లాలో డిప్యూటీ కలెక్టరే నిర్ణయించుకోవాలని సూచించింది. ఉద్దేశపూర్వకంగా ఉత్తర్వులను పాటించకపోవడంతో డిప్యూటీ కలెక్టర్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలుశిక్ష విధించింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేశారు డిప్యూటీ కలెక్టర్. ఈ పిటేషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

2013 డిసెంబర్ 11న గుంటూరులో ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించవద్దని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను డిప్యూటీ కలెక్టర్ ధిక్కరించారు. అప్పట్లో తహసీల్దార్‌గా ఉన్న సదరు అధికారి హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి 2014లో ఆక్రమణలు తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సదరు తహసీల్దార్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ డిప్యూటీ కలెక్టర్ సుప్రీంను ఆశ్రయించిగా... గత సోమవారం విచారణ జరిపింది ధర్మాసనం. విచారణలో డిప్యూటీ కలెక్టర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు జస్టిస్ బీఆర్ గవాయ్.

'అధికారులు తాము చట్టానికి అతీతులమన్న భావన కలిగి ఉండకూడదు. ఒకసారి కోర్టు హెచ్చరించింది. అయినా తిరిగి అదే చర్య చేశాడు. అతన్ని ఎలా క్షమించాలి. అతను తను హైకోర్టు కన్నా పెద్దవాడని అనుకుంటున్నాడా. ఎన్ని కుటుంబాలను ఖాళీ చేయించారు.. 80 మంది పోలీసులతో వెళ్లి హైకోర్టు ఆదేశాల్ని విస్మరించారు. అతను 48 గంటలు కస్టడీలో ఉంటే ఉద్యోగం పోతుంది' అంటూ డిప్యూటీ కలెక్టర్‌పై మండిపడ్డ జస్టిస్ గవాయ్.. ప్రతి అధికారికి హైకోర్టు ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత ఉందని తెలుసుకోవాలని స్పష్టం చేశారు.

అయితే డిప్యూటీ కలెక్టర్‌కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే జోక్యం చేసుకున్న న్యాయమూర్తి గవాయ్... అతను ఎన్నో కుటుంబాలను ఖాళీ చేయించారని, వారి పిల్లలు ఏమవుతారు అంటూ మండిపడ్డారు. సాధారణ పరిస్థితుల్లో పిటిషన్ తీసుకోవడం సరికాదని.. అయినా తాము కొంత సహనాన్ని పాటిస్తూ నోటీసు జారీ చేస్తున్నామని తెలిపింది. మే 5 వరకు హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు న్యాయవాది అవసరం లేదని, సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం లభిస్తుందని ధర్మాసనం తెలిపింది. డిప్యూటీ కలెక్టర్ కొంతకాలం ప్రభుత్వ అతిథిగా ఉండాలని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'డిప్యూటీ కలెక్టర్ మళ్లీ తహసీల్దార్‌గా లేదా పట్వారిగా పంపితే సరిపోతుంది' అని కూడా గతంలో సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## ఆదర్శ రైతు నిమ్మల.. ఎకరాకు 65 బస్తాలు పండించిన మంత్రి



పాలకొల్లు , 09 మే (క్రాంతి న్యూస్ ):రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలోని తన పొలంలో రబీ వరిలో ఎకరానికి 65 బస్తాల (బస్తాకు 75 కిలోల చొప్పున) సగటు దిగుబడి సాధించి ఆదర్శంగా నిలిచారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం పాలకొల్లులో ఏడీఏ అడ్డాల పార్వతి వెల్లడించారు. రామానాయుడు మొత్తం ఆరెకరాల విస్తీర్ణంలో వరి పీఆర్ 126 రకం(గ్రేడ్ ఎ) సాగు చేయగా.. 390 బస్తాల దిగుబడి వచ్చిందన్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, సరిపడా ఎరువులు, పురుగుమందుల వినియోగం, నీటి యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ చర్యలు, శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించారని తెలిపారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. హుండీకి రూ. 2.70 కోట్లు ఆదాయం



తిరుమల , 09 మే (క్రాంతి న్యూస్ ): కలియుగ ప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 22 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

నిన్న స్వామివారిని 64,850 మంది భక్తులు దర్శించుకోగా 28,816 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 2.70 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

తిరుమలలో భద్రత మరింత కట్టుదిట్టం

తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఆదేశాల మేరకు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రతను పెంచుతున్నారు. ఇందులో భాగంగా అధికంగా భక్తులు వచ్చే తిరుమలలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జిల్లా అధికారులతో సమావేశమై తిరుమల, తిరుపతి పరిసర ప్రాంతాల్లో తీసుకోవాల్సిన భద్రత అంశాలపై చర్చించారు. శుక్రవారం మధ్యాహ్నం భద్రత బలగాలతో తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.

## ఏపీ బీఆర్ఏజీసీఈటీ ఫలితాల్లో టాప్ త్రీ వీళ్లే

అమరావతి , 09 మే (క్రాంతి న్యూస్ ):డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకాలల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం ఉదయం మంత్రి శ్రీ బాల వీరాంజనేయస్వామి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం సాంఘీక సంక్షేమ శాఖ ఈ ప్రవేశ పరీక్షలను నిర్వహించింది. ఐదవ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాల్లో కర్నూలు జిల్లా నుంచి ఇద్దరు మొదటి, మూడో ర్యాంకు సాధించగా.. అనకాపల్లికి చెందిన విద్యార్థి రెండవ ర్యాంక్ సాధించారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షల్లో విశాఖ జిల్లాకు చెందిన విద్యార్థి మొదటి ర్యాంకు, కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రెండు, మూడు ర్యాంకులను సాధించారు.



ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి డోలా వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. గురుకులాల్లో భవిష్యత్తులో సీట్లు పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా వెళ్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో చదివే విద్యారులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్ కూడా అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. గురుకులాల్లో మెకానైజ్డ్ సిస్టం ఇంప్లిమెంట్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా విద్యను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్‌లు ఇప్పించి భవిష్యత్తుకు పునాదులు వేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి డోలా వీరాంజనేయస్వామి వెల్లడించారు.


5వ తరగతి ప్రవేశ పరీక్షలో..

మొదటి ర్యాంక్ - కడవల సుమతి (కర్నూలు జిల్లా)
రెండవ ర్యాంక్ - వియ్యపు శరత్ (అనకాపల్లి జిల్లా)
మూడవ ర్యాంక్ - బోయా విద్యా (కర్నూలు జిల్లా)

ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలో..

మొదటి ర్యాంక్ - రఘుపతి గీతిక (విశాఖ జిల్లా )
రెండవ ర్యాంక్ - ఈపూరు సుహృతి (కర్నూలు జిల్లా )
మూడవ ర్యాంక్ - పింజరి హసీనా (కర్నూలు జిల్లా)

## మాజీ సీఎం జగన్‌కు బిగ్ షాక్.. వేసవి తర్వాతే విచారణ



క్రాంతి న్యూస్ : ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. తనకు జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ కొనసాగించాలని ఆయన కోరుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు హైకోర్టు లో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు జడ్ ప్లస్ భద్రత కల్పించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరారు. అయితే ఈ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ సాగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది.కాగా మాజీ ముఖ్యమంత్రి అయిన తనకున్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్పీఎఫ్, ఎన్ఎస్‌జీలతో భద్రత కల్పించాలని ఇప్పటికే కేంద్రప్రభుత్వాన్ని జగన్ మోహన్ రెడ్డి అభ్యర్థించారు. పర్సనల్ సెక్యూరిటీ, జామర్లు, ఇల్లు, కార్యాలయం వద్ద భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనం సమకూర్చాలని కోరారు. అయితే కేంద్రం పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇవన్నీ కల్పించారని, ఆ తర్వాత తొలగించారని గుర్తు చేశారు. గతంలో ఉన్న జడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ నే తాను కొనసాగించాలని కోరుతున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## దేశం కోసం పూజలు చేయండి: పురంధేశ్వరి పిలుపు



దేశం కోసం పూజలు చేయండని బీజేపీ నేతలకు ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపునిచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు , ఆర్మీ చేస్తున్న దాడులను భారత సైనికులు తిప్పికొడుతున్నారు. దీంతో భారత జవాన్లకు ఎలాంటి ప్రమాదం జరగకూడదని, అలాగే వాళ్లలో మనో ధైర్యం నింపేందుకు మద్దతుగా నిలవాలని, ఇందుకు పూజలు చేయాలని ఆమె పేర్కొన్నారు. పాక్‌తో పోరాడుతున్న భారత సైన్యం, ప్రధాని మోడీ , దేశం కోసం రాష్ట్రంలోని అన్ని ప్రార్థనా మందిరాల్లో రెండు రోజుల పాటు పూజలు నిర్వహించాలని సూచించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశం సురక్షితంగా ఉండాలని ప్రార్థనలు చేయాలని పురంధేశ్వరి పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు వై ప్లస్ భద్రత



ఢిల్లీ , 09 మే (క్రాంతి న్యూస్ ): పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు నిర్వహిస్తుంది. ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచారు.

ఇప్పటివరకు ఆయనకు ఉన్న వై కేటగిరీ భద్రతను తాజాగా వై ప్లస్ కేటగిరీగా అభివృద్ధి చేశారు. ఈ కేటగిరీ మార్పుతో రామ్మోహన్ నాయుడికి రాష్ట్ర పోలీసుల తరపున ఇద్దరు గన్‌మెన్‌లు, అలాగే ఇద్దరు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండోలు భద్రతను కల్పిస్తారు. తాజా పరిస్థితుల్లో రామ్మోహన్ నాయుడిని నలుగురు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. వై ప్లస్ కేటగిరీ భద్రతకు అనుగుణంగా కేంద్రం నియమించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సీఆర్పీఎఫ్ కమాండో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి భద్రతకు విధుల్లో చేరినట్లు సమాచారం.

# జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయమని రాష్ట్రాలను బలవంత పెట్టలేం..: సుప్రీంకోర్టు

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అంతా హిందీ, ఇంగ్లీషు భాషలతో పాటు ఓ స్థానిక భాషను కూడా నేర్చుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానాన్ని తీసుకు వచ్చింది. జాతీయ విద్యా విధానంలో భాగమైన ఈ సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని కూడా వివరించింది. అయితే కొన్ని రాష్ట్రాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బలవంతంగా భాషలు రుద్దడం సరికాదంటూ తాము ఈ విధానాన్ని అమలు చేయమని చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళలు కేంద్రంతో గొడవకు దిగగా.. ఇటీవలే ఓ న్యాయవాది సుప్రీం కోర్టుకు వెళ్లారు. ఈ మూడు రాష్ట్రాలు కచ్చితంగా ఈ విధానాన్ని అమలు చేసేలా చూడాలంటూ పిటిషన్ వేయగా.. సుప్రీం కోర్టు దాన్ని కొట్టివేసింది. విద్యావిధానాన్ని అమలు చేయాలని ఏ రాష్ట్రాన్ని బలవంతం లేయలేమని తేల్చి చెప్పింది.

జాతీయ విద్యా విధానంపై తమిళనాడు.. కేంద్ర ప్రభుత్వం మధ్య తీవ్ర వివాదం సాగుతోంది. విద్యార్థులకు అన్ని భాషలు నేర్పిస్తే మంచిదని కేంద్రం చెబుతుండగా.. తమ ప్రాంతానికి, భాషకు, ప్రజలకు నష్టం కల్గించే చర్యలను అస్సలే అనుమతించబోమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చెబుతున్నారు. కానీ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ మాత్రం దీన్ని అమలు చేస్తేనే మీ రాష్ట్రానికి నిధులు మంజూరు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు పశ్చమ బెంగాల్, కేరళలు కూడా ఈ విద్యా విధానాన్ని అమలు చేయబోమని తేల్చి చెప్పాయి. దీంతో ఓ న్యాయవాది సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు రాజ్యాంగ పరంగా విద్యా విధానాన్ని అమలు చేసేలా చూడాలంటూ అందులో పేర్కొన్నారు.



అలాగే దేశ వ్యాప్తంగా విద్యలో ఉన్న ఏకరూపతను నెలకొల్పడానికి కేంద్రం ఎన్ఈపీ విధానాన్ని అమలు చేయాలని చూస్తోందని.. కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం దీన్ని రాజకీయ సమస్యగా మారుస్తున్నాయని ఆరోపించారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఈ హక్కును దూరం చేస్తున్నాయని వివరించారు. కానీ దీన్ని అరికట్టి దేశంలోని విద్యార్థులు అందరికీ ప్రభావవంతమైన విద్య పొందేలా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అయితే దీన్ని నేడు సుప్రీం కోర్టు పరిశీలించింది. ఈక్రమంలోనే పిటిషనర్‌కు ఈ కేసుతో గల సంబంధం ఏంటో చెప్పాలని ప్రశ్నించింది.

ఇందుకు పిటిషనర్ బదులిస్తూ.. తాను తమిళనాడుకు చెందిన వ్యక్తినని.. ప్రస్తుతం ఢిల్లీలో స్థిరపడ్డానని చెప్పారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం.. దేశ రాజధానిలో స్థిరపడ్డప్పుడు వివిధ రాష్ట్రాలో జాతీయ విద్యావిధానం అమలు గురించి పిటిషన్ వేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. అలాగే ఆయన వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. మీ పిల్లలు ఢిల్లీలో హిందీ నేర్చుకోవడం కొనసాగించవచ్చని పిటిషనర్‌కు తెలిపింది. అలాగే విద్యా విధానాన్ని అమలు చేయాలని ఏ రాష్ట్రాన్ని తాము బలవంతం చేయలేమని జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. కానీ రాష్ట్ర సర్కారు తీసుకునే చర్యల వల్ల పౌరుల ప్రాథమిక హక్కులకు ఉల్లంఘన జరిగితే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చని వివరించింది.

## మనోహర్ పారికర్ సార్, మీరు లేకున్నా.. మీ నిర్ణయం భారత్‌ని రక్షించింది.



పాకిస్తాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లు, క్షిపణుల నుంచి భారత్‌ని "ఎస్ -400 సుదర్శన చక్ర" క్షిపణి రక్షణ వ్యవస్థ కాపాడుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలో ఇది ఒకటి. అత్యంత ఖచ్చితత్వంతో శత్రువుల నుంచి వస్తున్న వైమానిక దాడులను తిప్పికొడుతుంది. గురువారం రాత్రి సమయంలో పాకిస్తాన్ దాడిని కూడా ఈ వ్యవస్థ సమర్థంగా అడ్డుకుంది.

రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ పనితీరుపై ఇప్పుడు అందరు ప్రశంసలు కురిపిస్తాను. కానీ, ఈ వ్యవస్థ కొనుగోలు కోసం భారత్ చాలా ఇబ్బందులు, హెచ్చరికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ముఖ్యంగా, %ూ%-400 కొనుగోలు చేయవద్దని అమెరికా, భారత్‌పై ఎంతో ఒత్తిడి తీసుకువచ్చింది. మనదేశంలోని కొందరు నేతలు కూడా ఇంత ఖర్చుతో ఈ వ్యవస్థని ఎందుకు కొనుగోలు చేస్తున్నారంటూ ప్రశ్నించారు.

అయితే, ఈ డీల్ వెనక దివంగత రక్షణ మంత్రి మనోహర్ పారికర్ తెగువ కనిపిస్తుంది. రష్యాతో ఈ ఒప్పందం కుదుర్చుకోవడంలో 2016లో అప్పటి ఢిఫెన్స్ మినిస్టర్ పారికర్ కీలకంగా వ్యవహరించారు. ఎన్నో ఒత్తిళ్లు వచ్చినప్పటికీ, భారత్‌కి చైనా, పాకిస్తాన్ నుంచి పొంచి ఉన్న ముప్పు కారణంగా వీటిని రష్యా నుంచి కొనుగోలు చేశారు. ఇప్పుడు, దీని ప్రభావం స్పష్టంగా ప్రజలకు తెలుస్తోంది.

ఎస్-400 క్రూయిజ్ క్షిపణులు, విమానాలు, ఇంటర్మీడియట్-రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా సులభంగా ఢీకొట్టగలదు. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాలు, నాటో కూటమిలో కూడా దీనికి సరితూగే క్షిపణి రక్షణ వ్యవస్థ లేదు. 2018లో రష్యాతో ఐదు ఎస్ -400 యూనిట్లను కొనుగోలు చేయడానికి $5 బిలియన్ల ఒప్పందంపై భారత్ సంతకం చేసింది. ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే ఈ క్షిపణి వ్యవస్థ 600 కి.మీ దూరంలో ఉన్న శత్రు దేశాల లక్ష్యాలను టార్గెట్ చేయగలదు.

## 'మా ప్రధాని పిరికిపంద'.. పార్లమెంట్‌లో రెచ్చిపోయిన పాక్ ఎంపీ



భారత్, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలు పాకిస్థాన్ పై విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలో పాక్ నాయకులు వారి ప్రధాని షెహబాజ్ షరీఫ్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్తాన్ పై దాడి చేసినట్లు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ అధికారికంగా ప్రకటన చేసిన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్తాన్ లోని మొత్తం ఆరు స్థావరాలలో దాడులు చేసినట్లు తెలిపింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో కూడా పాకిస్థాన్ ప్రధాని పై ఆ దేశ ఎంపీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పాక్ పార్లమెంట్‌లోనే పాకిస్తాన్ ప్రధానిని, ఆర్మీ చీఫ్‌ను తిడుతూ ఓ ఎంపీ బూతులతో రెచ్చిపోయారు. యుద్ధాన్ని ఎదుర్కొలేక పిరికిపందల్లా దాక్కున్నారని వారిపై విమర్శలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి అక్కడి ప్రజలు మరో షాక్ ఇచ్చారు. రోడ్లపై నిరసన తెలుపుతున్నారు. పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ విఫలమయ్యారని ఈ పాలన తమకు వద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారత్ - పాక్ యుద్ధంపై స్పందించిన చైనా

భారత్ పాకిస్తాన్ యుద్ధంపై చైనా స్పందించింది. ఇరుదేశాల మధ్య పరిణామాలతో ఆందోళనగా ఉందని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ తెలిపారు. టెర్రరిజానికి తాము వ్యతిరేకమని అన్నారు. పొరుగు దేశాల్లో శాంతి, సుస్థిరత అవసరమని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు అంతర్జాతీయ సమాజంతో కలిసి నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. భారత్ ,పాకిస్తాన్ అంతర్జాతీయ చట్టాలను పాటించాలని సూచించారు. ఇరు దేశాలు సంయమనం పాటించి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.



ఇండియా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దులో పాక్ కాల్పులు జరుపుతోంది. డ్రోన్లు,మిసైళ్లతో దాడుల చేస్తోంది. అంతే ధీటుగా 50 కి పైగా పాక్ డ్రోన్లను ఇండియా ధ్వంసం చేసింది. పాకిస్తాన్ ను దెబ్బకొడుతోంది. పాక్ దాడులకు భారత్ ధీటుగా బదులిస్తోంది.

అటు అమెరికా కూడా భారత్,పాకిస్తాన్ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలు చేశారు. భారత్ ,పాకిస్తాన్ మధ్య తాము జోక్యం చేసుకోబోమన్నారు. జరుగుతున్న పరిణామాలకు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయితే ఈ ఉద్రిక్త పరిస్థితులు తగ్గాలని అమెరికా కోరుకుంటుందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



విజయనగరం రూరల్ , 09 మే (క్రాంతి న్యూస్ ):ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉడాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## 'అక్కడ ప్రతి రోజు బ్లాక్ అవుట్'.. ఆదేశాలు జారీ

భారత్- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరాయి. భారత్, పాక్ మధ్య కాల్పులు, వైమానిక దాడులు చోటుచేసుకుంటున్నాయి. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో హర్యానా లోని అంబాలలో ప్రతి రోజు బ్లాక్ అవుట్ ప్రకటించారు. ఈ తరుణంలో శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రతి రోజు బ్లాక్ అవుట్ కు నిర్వహించాలని అంబాల కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో ఇన్వర్టర్లు, జనరేటర్లు, పవర్ బ్యాకప్ పరికరాలు వినియోగించ వద్దని సూచించారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఇది అమల్లో ఉంటుందని ఆయన వెల్లడించారు. యుద్ధం లేదా అత్యవసర పరిస్థితుల్లో లైట్లు, ఇతర విద్యుత్ ఉపకరణాలను అపేయడాన్ని బ్లాక్ అవుట్ అంటారు.

## స్పందించారు.. దాహం తీర్చారు




జఫర్‌గఢ్ , 09 మే (క్రాంతి న్యూస్ ):జఫర్‌గఢ్‌లోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. 'ఈనాడు' సూచన మేరకు తహసీల్దార్ శంకరయ్య స్పందించారు. కార్యాలయంలో మంగళవారం రెండు మట్టి కుండలను ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనీల్‌బాబు, ఆర్ఐ బలరాంమూర్తి, కార్యాలయ సిబ్బంది రాజ్‌కుమార్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ ఫెయిల్ అవ్వడానికి కారణాలు


హెల్త్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ):శరీరంలో కీలకమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి. మూత్రపిండాలు బాడీలో అనేక ముఖ్యమైన విధుల్ని నిర్వహిస్తాయి. రక్తాన్ని శుభ్రపర్చడం, శరీరం నుంచి టాక్సిన్లు తొలగించడం, అదనపు ద్రవాల్ని ఫిల్టర్ చేయడం లాంటి పనుల్ని కిడ్నీలు నిర్వహిస్తాయి. అంతేకాకుండా మూత్రపిండాలు రక్తపోటును నియంత్రించడంలో, ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడంలో, ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడంలో, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సాయపడతాయి.

ఎంతో కీలకమైన కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయితే, వేగంగా మారుతున్న జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదముంది. మూత్రపిండాల సంబంధిత సమస్యల్ని గుర్తించే సమయానికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. అయితే, మన రోజువారీ కొన్ని అలవాట్లు కిడ్నీలను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఏం కాదులే అనుకోని మనం చేసే కొన్ని పనులు కిడ్నీ వ్యాధులకు కారణమవుతాయి. ఆ అలవాట్లు ఏంటి, కిడ్నీలను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో తెలుసుకుందాం.

**ధూమపానం, మద్యపానం**

ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉన్నవారికి కూడా కిడ్నీ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ. ధూమపానం, మద్యపానం ఎక్కువ చేయడం వల్ల కిడ్నీల ఆరోగ్యానికి హాని కలుగుతుందని నిపుణులు అంటున్నారు. ఈ రెండు అలవాట్లు మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేయడం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (%జఖణ%) ప్రమాదాన్ని పెంచుతాయి. ధూమపానం మూత్రపిండాలకు రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుందని, దీనివల్ల మూత్రపిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. అధికంగా మద్యం సేవించడం వల్ల కాలేయం దెబ్బతింటుంది, ఇది మూత్రపిండాలపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుంది.

**మూత్రాన్ని బలవంతంగా ఆపుకోవడం**



నలుగురిలో ఉన్నప్పుడు, ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు, లేదా ఒళ్లు బద్ధకం వల్లో కొన్ని సార్లు మూత్రాన్ని బలవంతంగా ఆపుకుంటారు. అయితే, మీరు చేసే ఈ చిన్న పొరపాటు అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే కిడ్నీలపై ప్రభావం పడుతుంది. కిడ్నీలో రాళ్లు, ఇన్ఫెక్షన్లు, మూత్ర వ్యవస్థ దెబ్బతినడం వంటి అనేక సమస్యలు వస్తాయి. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదముంది. ఇలా పదే పదే చేయడం వల్ల మూత్రంలో మంట, నొప్పి వంటి సమస్యలు రావచ్చు.

**ఉప్పు ఎక్కువ తీసుకోవడం**

తెల్ల రంగులో ఉండే ఉప్పు ఎక్కువ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా హానికరం. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు ఎక్కువగా పెరుగుతాయి. దీంతో.. దాహం ఎక్కువగా వేస్తుంది. యూరిన్‌కి ఎక్కువగా వెళ్లాల్సి వస్తుంది. దీంతో, కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకునేవారి శరీరంలో వాపులు వచ్చే ప్రమాదముంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిపై ప్రభావం చూపుతుంది. దీంతో, కీళ్ల నొప్పులు ఎక్కువయ్యే ప్రమాదముంది. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో కూడా ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఇవి తీసుకుంటే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధికి కారణమవుతుంది.

**చక్కెర అధికంగా ఉన్న ఫుడ్స్, డ్రింక్స్ తీసుకోవడం**

చక్కెరతో పాటు షుగరీ డ్రింక్స్, షుగరీ ఫుడ్స్ ఎక్కువ తీసుకోకూడదంటున్నారు నిపుణులు. చక్కెర ఎక్కువ తింటే ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చక్కెర ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగే ప్రమాదముంది. ఈ యూరిక్ యాసిడ్‌ని కిడ్నీలు ఫిల్టర్ చేయడం కష్టం ఎక్కువ వస్తుంది. చక్కెర ఎక్కువగా తినడం వల్ల తాత్కాలికంగా ఎనర్జీ వస్తుంది. కానీ, కొన్ని వ్యతిరేక ప్రభావాల వల్ల శక్తిని కోల్పోయి నీరసంగా ఉంటారు. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల డయాబెటిస్, ఊబకాయం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ రెండూ సమస్యలు కిడ్నీల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయి.

**శారీరక శ్రమకి దూరంగా ఉండటం, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం**

ఈ రోజుల్లో చాలా మంది వ్యాయామానికి దూరంగా ఉంటున్నారు. బిజీ లైఫ్ స్టైల్ కారణంగా వ్యాయామం చేసే సమయం ఉండటం లేదు. వర్క్ స్టైల్ కారణంగా చాలా మంది ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోని పనిచేస్తున్నారు. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ మందగిస్తుంది. ఇవి డయాబెటిస్, రక్తపోటు వ్యాధులకు కారణమై.. కిడ్నీలను ప్రమాదంలో పడేస్తాయి. ఇక, చాలా మంది చిన్న చిన్న నొప్పులకే పెయిన్ కిల్లర్స్ వాడుతున్నారు. డాక్టర్ సలహా లేకుండా వాడే ఈ మందుల వల్ల కిడ్నీలపై ఒత్తిడి ఎక్కువ పడుతుంది. దీంతో, భవిష్యత్తుల కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

**కిడ్నీలను కాపాడుకునే చిట్కాలు**

అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు లేదా 60 ఏళ్లు పైబడిన వారు క్రమం తప్పకుండా వైద్యుణ్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి.

రోజూ తగినంత నీరు తాగాలి. ఇది శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్లను తొలగించడంలో సాయపడుతుంది.


సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లను ఆహారంలో భాగం చేసుకోండి.

ఆహారంలో ఉప్పు తీసుకోవడాన్ని పరిమితం చేయండి. ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్న తినడం మానుకోవాలి.

తినే తిండితో పాటు శారీరక శ్రమ కూడా అవసరం. వ్యాయామాన్ని భాగం చేసుకోండి. మీకు ఏదైనా వ్యాధులు ఉంటే వైద్యుణ్ని సంప్రదించి తేలికపాటి వ్యాయామాలు చేయండి.

# ముఖంపై ముడతలు పెరిగిపోయాయా..?

హెల్త్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ):వయస్సు మీద పడుతున్న కొద్దీ సాధారణంగా ఎవరికైనా సరే ముఖంపై ముడతలు ఏర్పడుతుంటాయి. ఇది సహజమే. వయస్సు పెరిగే కొద్దీ చర్మం తన సహజ సాగే గుణాన్ని కోల్పోతుంది. దీంతో ముఖంపైనే కాదు శరీరంలో ఇతర చోట్ల కూడా ముడతలు వస్తాయి. అయితే కొందరికి వృద్ధాప్యం రాకపోయినా సరే యుక్త వయస్సులో ఉన్నప్పటికీ ముఖం ముడతలు పడినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, సరైన టైముకు భోజనం చేయకపోవడం, పోషకాహార లోపం, మద్యం ఎక్కువగా సేవించడం, పొగ తాగడం, రాత్రి పూట ఆలస్యంగా నిద్రించడం, థైరాయిడ్, డయాబెటిస్ వంటి అంశాల వల్ల చాలా మందికి యుక్త వయస్సులోనే ముఖంపై ముడతలు వస్తుంటాయి. అయితే కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ ముడతలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలంటే..



**కొబ్బరినూనె..**

ముఖంపై ఏర్పడే ముడతలతోపాటు మొటిమలు, మచ్చలను తగ్గించడంలో కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది. ఇది చర్మానికి సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది. పొడిబారడం తగ్గుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. కొబ్బరినూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా కొబ్బరినూనెను తీసుకుని వేడి చేసి ముఖం, మెడ, మోచేతులపై రాయాలి. రాత్రి పూట ఇలా చేసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. కొబ్బరినూనెకు బదులుగా మీరు ఆలివ్ ఆయిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఈ నూనెలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి తేమను అందిస్తాయి. ముఖంపై ఉండే ముడతలను తగ్గిస్తాయి.

**కలబంద..**

చర్మానికి మేలు చేయడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబందలో చర్మాన్ని సంరక్షించే గుణాలు ఉంటాయి. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా తాజా కలబంద గుజ్జును తీసుకుని ముఖానికి నేరుగా అప్లై చేయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే ఫలితం ఉంటుంది. అరటి పండుతో ఫేస్ మాస్క్ వేసి కూడా ఉపయోగించవచ్చు. అరటి పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మం సాగే గుణాన్ని పెంచుతాయి. దీని వల్ల ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా అరటి పండును నలిపి ముఖానికి నేరుగా అప్లై చేయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. అవసరం అయితే అందులో కాస్త తేనె లేదా పెరుగు కలిపి రాసుకోవచ్చు. ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముడతలు, మచ్చలు పోతాయి.

**తేనె..**

తేనె చర్మానికి సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తేనె యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. కొద్దిగా తేనెను తీసుకుని నేరుగా ముఖానికి అప్లై చేయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి ముఖం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. బొప్పాయి పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది చర్మంపై ఉండే మృత కణాలను తొలగిస్తుంది. చర్మానికి సహజసిద్ధమైన కాంతిని తెస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. బొప్పాయి పండు గుజ్జును నేరుగా ముఖానికి రాస్తుంటే ఫలితం ఉంటుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే కచ్చితంగా ముఖంపై ఉండే ముడతలు పోయి వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. ముఖం సహజసిద్ధమైన కాంతిని పొందుతుంది.



# క్రీడలు





## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత.. ఐపీఎల్ నిరవధిక వాయిదా..!


స్పోర్ట్స్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ):భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను నిరవధికంగా వాయిదా వేసింది. ధర్మశాలలో గురువారం పంజాబ్-ఢిల్లీ మధ్య జరిగిన మ్యాచ్ అర్ధాంతరంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే.



జమ్మూ కశ్మీర్, పఠాన్‌కోట్‌లో పాకిస్తాన్ డ్రోన్, వైమానిక దాడుల నేపథ్యంలో బ్లాక్ అవుట్ కారణంగా మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత మ్యాచ్‌ను కొనసాగించలేమన్న బీసీసీఐ మ్యాచ్‌ను అర్ధాంతరంగా రద్దు చేసింది. ఫ్లడ్ లైట్ల లోపం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. ప్రేక్షకులు, ఆటగాళ్లను మైదానం బయటకు తీసుకువచ్చింది. సాంకేతిక లోపం కారణంగా మ్యాచ్ రద్దు చేసినట్లు బీసీసీఐ పేర్కొంది. ధర్మశాల నుంచి క్రికెటర్లతో పాటు సిబ్బంది, బ్రాడ్‌క్యాస్టింగ్ సిబ్బందిని తరలించేందుకు బీసీసీఐ ప్రత్యేకంగా రైలును పంపింది. ఇదిలా ఉండగా.. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ప్రస్తుతం ఐపీఎల్‌ను నిర్వహించడం ఏమాత్రం మంచిది కాదని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ఈ క్రమంలోనే లీగ్‌ను నిరవధికంగా వాయిదా వేసినట్లు ఆ అధికారి జాతీయ మీడియాకు వివరించారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్‌లో గురువారం నాటికి 58 మ్యాచులు జరిగాయి. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ - బెంగళూరు రాయల్ చాలెంజర్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఫైనల్‌తో సహా మొత్తం 74 మ్యాచులు జరుగాల్సి ఉంది. ప్రస్తుతం టోర్నీ చివరి దశలో ఉన్నది. ఫైనల్‌తో సహా మొత్తం 16 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా.. ఫైనల్ ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్‌కతాలో జరగాల్సింది. అయితే, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ గురువారం ఐపీఎల్ 18వ సీజన్ కొనసాగుతుందని తెలిపారు. అయితే, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ఆటగాళ్ల భద్రతను దృష్టిలో పెట్టుకొని తాజాగా బీసీసీఐ లీగ్‌ను నిరవధికంగా వాయిదా వేయాలని నిర్ణయించింది.

## అలా సమాచారం ఇలా నిర్ణయం


స్పోర్ట్స్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ): నెల రోజుల్లో భారత జట్టు సుదీర్ఘమైన ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. 2025-27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప సైకిల్‌కు ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌లు ఆడడం ద్వారా శ్రీకారం చుట్టనుంది. ఈ సిరీసకు తానే సారథ్యం వహించాలన్న ఆకాంక్షను రోహిత్ శర్మ పలు సందర్భాలలో వ్యక్తంజేశాడు. కానీ బుధవారంనాడు అనూహ్యంగా రోహిత్.. టెస్ట్‌ల నుంచి రిటైరవుతున్నట్టు ప్రకటించి అటు బీసీసీఐకి ఇటు తన అభిమానులకి షాకిచ్చాడు. అయితే, రోహిత్ అనూహ్య నిర్ణయం వెనక పెద్ద తతంగమే నడిచినట్టు జాతీయ మీడియా కథనం. ఆ కథనాల ప్రకారం.. వచ్చేవారం జాతీయ సెలెక్షన్ కమిటీ



ఇంగ్లండ్ టూర్‌కు జట్టును ఎంపిక చేయనుంది. అయితే, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ కొత్త కెప్టెన్ నేతృత్వంలోనే ఇంగ్లండ్‌తో తలపడాలని పట్టుదలగా ఉన్నాడు. ఈ సమాచారం ఎలాగోలా రోహిత్ చెవిన పడింది. అంతే.. అప్పటికప్పుడే టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పాలనుకున్న రోహిత్ ఈ విషయాన్ని బీసీసీఐకి ఈ-మెయిల్ ద్వారా చేరవే శాడు. దీంతో ఇంత అనూహ్యంగా నిర్ణయం ఎందు కు తీసుకున్నాడంటూ బోర్డు పెద్దలు కూడా షాక్ తిన్నారు. బోర్డుకు ఈమెయిల్ చేసిన కొద్దిసేపటికే సోషల్‌మీడియా ద్వారా తన వీడ్కోలు నిర్ణయాన్ని రోహిత్ వెల్లడించాడు. కాగా..అదే సమయంలో ముంబైలోని క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఉన్న అజిత్ అగర్కార్ చాలాసేపు సెల్‌ఫోన్లో మాట్లాడుతూ కనిపించాడు. అతడు అంత సుదీర్ఘ సమయం ఫోన్లో సంభాషించింది రోహిత్‌తోనేనట. ఇక..రోహిత్ నిర్ణయాన్ని స్వాగతించిన పలువురు మాజీ క్రికెటర్లు, ఐసీసీ..టెస్టుల్లో అతడు అందించిన సేవలను కొనియాడారు.

భారత వ్యాఖ్యాతలపై హిట్‌మ్యాన్ గరం : భారత క్రికెట్ వ్యాఖ్యాతలపై కెప్టెన్ రోహిత్ శర్మ ఫైర్ అయ్యాడు. ఓ ఆటగాడిని లక్ష్యంగా చేసుకొని ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డాడు. ఆటను వదిలి మసాలా వేయడానికి ఎక్కువగా పాకులాడుతున్నారని చురకంటించాడు. మనోళ్ల వ్యాఖ్యానంతో పోలిస్తే ఆస్ట్రేలియా వ్యాఖ్యాతలు బాధ్యతాయుతంగా వ్యవహరి స్తారన్నాడు. 'కామెంటేటర్ల వ్యాఖ్యలు వింటే బాధేస్తుంది. పేలవ ఫామ్ గురించి విమర్శలు చేయడంలో తప్పులేకపోయినా.. దానికీ ఓ హద్దు ఉందనే స్పృహ కామెంటేటర్లలో ఉండాలి. ఏదో మనసులో పెట్టుకొని అదే పనిగా విమర్శలు చేయడం తగదు. కొందరైతే ఆట గురించి విశ్లేషించకుండా, ఆటగాడి వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతుం టారు. భారత్‌లో వ్యాఖ్యాతలు ఏదో ఒక అజెం డాతోనే వ్యాఖ్యానం చేస్తున్నట్టు అనిపిస్తుంది. ఇది సరికాదు' అని హితవు పలికాడు.

## కొకైన్ సరఫరా కేసులో.. ఆస్ట్రేలియా క్రికెటర్‌కు శిక్ష



స్పోర్ట్స్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ): ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ స్టువార్ట్ మెక్ గిల్ .. జైలు శిక్షలో భాగంగా సమాజ సేవలో పాల్గోనసున్నాడు. కొకైన్ సరఫరా చేసిన కేసులో అతన్ని దోషిగా తేల్చారు. కొకైన్ వాడినట్లు అతను అంగీకరించాడు. డ్రగ్ డీలర్లకు తన భాగస్వామి సోదరుడిని పరిచయం చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. జైలుశిక్షలో భాగంగా అతను 495 గంటల పాటు సమాజసేవలో పాల్గొనేందుకు అంగీకరించాడు. కొకైన్ డీల్ నేపథ్యంలో మెక్‌గిల్‌ను కొందరు కిడ్నాప్ చేశారు. ఆ కేసులో కొందర్ని అరెస్టు చేశారు. మార్చి నెలలో జ్యూరీ ఈ కేసులో తీర్పునిస్తూ మెక్‌గిల్‌కు క్లియరెన్స్ ఇచ్చింది.

## మేమంతా మీ వెంటే..: త్రివిధ దళాలకు మద్దతుగా క్రీడాకారులు

స్పోర్ట్స్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ): 'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్ - పాక్ మధ్య అలజడి వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. దేశ సరిహద్దుల్లో పాక్ పాల్పడుతున్న దుశ్చర్యలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది. దేశ ప్రజల సంరక్షణ కోసం శ్రమిస్తోన్న త్రివిధ దళాలకు



దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. సైన్యం సేవలను కొనియాడుతూ తాజాగా పలువురు క్రీడాకారులు సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. సైన్యం వెంటే తాము ఉన్నట్లు తెలిపారు.

"దేశ సంరక్షణలో భాగంగా మన సైన్యం తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. మన దేశ గౌరవాన్ని పెంచడంలో వారు ఎప్పుడూ ముందుంటారు. కాబట్టి, ఇలాంటి క్లిష్ట సమయాల్లో తప్పుడు కథనాల వ్యాప్తి, అలాంటి వార్తలను నమ్మకుండా ప్రతీ భారతీయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని క్రికెటర్ రోహిత్ శర్మ పేర్కొన్నారు. భారత ఆర్మీకి చెందిన వీర మహిళలు, పురుషులను ఉద్దేశించి పీవీ సింధు మాట్లాడారు. "మీ ధైర్యం, క్రమశిక్షణ, త్యాగమే మన జాతికి బలం. ఆపరేషన్ సిందూర్ వంటి పరిస్థితుల వేళ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మీ ధైర్యం, నిస్వార్థ సేవలను ఎల్లవేళలా మేము గుర్తు చేసుకుంటాం. దేశం మొత్తం మీ వెంట నడుస్తోంది" అని సింధు అన్నారు. "జమ్మూపై పాక్ చేపట్టిన డ్రోన్ దాడిని సమర్థవంతంగా అడ్డుకున్న పోరాట యోధులను గౌరవిద్దాం" అని శిఖర్ ధావన్ తెలిపారు.

## శ్రీకాంత్‌కు ఆయుష్ షాక్

స్పోర్ట్స్ న్యూస్ , 09 మే (క్రాంతి న్యూస్ ): భారత యువ షట్లర్లు ఆయుష్ షెట్టి, ఉన్నతి హుడా తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో జోరు కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో వారు సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో అడుగు పెట్టారు. గురువారం



హోరాహోరీగా జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 20 ఏళ్ల ఆయుష్ 21-16, 15-21, 21-17తో సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌కు షాకిచ్చాడు. తొలి రౌండ్‌లో..ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప రన్నరప్ లీ చియాను కంగుతినిపించిన ఆయుష..క్వార్టర్స్‌లో ఏడో సీడ్ బ్రియాన్ యంగ్ (కెనడా)తో అమీతుమీ తేల్చుకుంటాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఉన్నతి 21-12, 21-17తో స్థానిక క్రీడాకారిణి లిన్ యున్‌పై నెగ్గింది.

KR TV క్రాంతి
శనివారం 10-05-2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## తెరపైకి క్రేజీ కలయిక!

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఈ సంక్రాంతికి ఓ భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు వెంకటేశ్ . కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంత వరకు ప్రకటించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై స్పష్టత వస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన తన తదుపరి చిత్రం కోసం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేతులు కలపనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర విషయమై ఇరువురి మధ్య కథా చర్చలు పూర్తయ్యాయని.. త్రివిక్రమ్ ప్రస్తుతం పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని తెలిసింది. ఇది ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశముంది. దీన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ గతంలో వెంకీ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు రచయితగా పని చేశారు. అవి బాక్సాఫీస్ ముందు భారీ విజయాల్ని అందుకున్నాయి. అయితే త్రివిక్రమ్ దర్శకుడిగా మారాక ఇన్నేళ్లకు వెంకటేశ్‌తో కాంబో కుదరడం సినీప్రియుల్లో అంచనాలు పెంచుతోంది.



## కృష్ణుడిగా నటించాలనుకుంటున్నా!

మరికొద్ది రోజుల్లో 'సితారే జమీన్ పర్'తో తెరపైకి రాబోతున్న బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్.. సందర్భం వచ్చినప్పుడల్లా తన కలల ప్రాజెక్టు మహాభారతం గురించి చెప్తుంటారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. ఇది కష్టమైన కల అని అన్నారు. "మహాభారతం నా కల.. నేను దానికి తెరపై జీవం పోయాలని ఆశిస్తున్నా. కానీ ఇది చాలా కష్టమైన కల. మహాభారతం మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపరచదు. కానీ మీరు మహాభారతాన్ని నిరాశపరచవచ్చు. అందుకే నేను జాగ్రత్తగా అడుగులు వేస్తున్నా" అని తెలిపారు. ఇందులో తనకిష్టమైన ప్రాత గురించి చెప్తూ.. "కృష్ణుడి పాత్ర నన్ను ఎంతో ప్రభావితం చేసింది. ఆ పాత్ర నాకు నిజంగా నచ్చింది. అందుకే కృష్ణుడిగా నటించాలనుకుంటున్నా. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. ఇప్పుడే నేను దీని గురించి పూర్తిగా చెప్పాలనుకోవట్లేద"ని చెప్పుకొచ్చారు.



## నా భర్తకి నేను హీరోయిన్ అని తెలియదు : అమలా పాల్



ప్రముఖ మలయాళం నటి అమలా పాల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. తన భర్త జగత్ దేసాయిని డేటింగ్ చేస్తున్న సమయంలో తాను ఒక నటినని అతనికి తెలియదని ఆమె చెప్పారు. ఇటీవల ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలా పాల్ ఈ విషయాన్ని మీడియాతో పంచుకున్నారు.ఆమె మాట్లాడుతూ, "మేము గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నాడు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను" అని అన్నారు. అయితే నేను గర్భవతిగా ఉన్న సమయంలో తానకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి అతను చాలా ఆశ్చర్యపోయాడు అంటూ అమలాపాల్ చెప్పుకోచ్చింది. దర్శకుడి విజయ్‌తో విడాకులు తీసుకున్న అనంతరం 2023లో జగత్ దేశాయిని పెళ్లి చేసుకుంది అమలాపాల్. 2024 జూన్‌లో వీరికి కొడుకు పుట్టాడు. సినిమాల విషయానికి వస్తే.. గతేడాది ఆడుజీవితం, లెవెల్ క్రాస్ సినిమాలతో సూపర్ హిట్లు అందుకుంది ఈ భామ.


## చిరునవ్వులు చిందిస్తూ

నాగార్జున, ధనుశ్ ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయిక. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ప్రధాన పాత్రధారుల ఫస్ట్‌లుక్ పోస్టర్లు, ఫస్ట్ సింగిల్ 'పోయిరా మామా' సినిమాపై అంచనాలను పెంచేశాయి. తాజాగా, ఈ సినిమా నుంచి ధనుశ్, రష్మిక కలసి ఉన్న స్టిల్‌ను విడుదల చేశారు మేకర్స్. చిరునవ్వులు చిందిస్తున్న ఈ ఇద్దరి లుక్ ప్రస్తుతం అందర్నీ ఆకట్టుకుంటోంది. జూన్ 20న సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.




## సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన తమన్నా 'ఓదెలా 2'

మిల్క్ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ సినిమా 'ఓదెల 2' . ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రస్తుతం ఈ సినిమా అందుబాటులో ఉంది. 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా దర్శకుడు అశోక్ తేజ ఈ చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మరో దర్శకుడు సంపత్ నంది కథ అందిచారు.



## హారర్ చిత్రంతో హాలీవుడ్‌లోకి కంగనా రనౌత్ ఎంట్రీ

హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది కంగనా రనౌత్ . ఓ హారర్ ఫిల్మ్‌లో ఆమె నటిస్తోంది. బ్లెస్డ్ బీ ద ఈవిల్ చిత్రంలో కంగనా నటించనున్నది. తనూ వెడ్స్ మనూ, ఫ్యాషన్, క్వీన్, తలైవీ లాంటి చిత్రాల్లో నటించిన బాలీవుడ్ క్వీన్ ఇప్పుడు హాలీవుడ్‌లో తన పర్ఫార్మెన్స్ ఇవ్వనున్నది. స్కార్లెట్ రోజ స్టాలోన్‌తో కలిసి కంగనా ఆ చిత్రంలో తన పాత్రను పోషించనున్నది. యాక్షన్ హీరో సూపర్ స్టార్ సిల్వస్టర్ స్టాలోన్ కుమార్తె స్కార్లెట్ రోజ్ స్టాలోన్. ఈ ఫిల్మ్‌లో టీన్ వోల్ఫ్ నటుడు టైలర్ పోసే కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనురాగ్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. స్క్రీన్ ప్లే గాథ తివారీ. ఈ చిత్రాన్ని ఇద్దరు కలిసి ప్రొడ్యూస్ చేయనున్నారు. హారర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఈ వేసవిలోనే షూటింగ్ ప్రారంభంకానున్నది. విదేశీ చిత్రాలపై 100 శాతం పన్ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఈ చిత్రాన్ని అమెరికాలనే షూట్ చేయనున్నారు.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com